మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 13 డిసెంబరు 2023 | పేజీలు 8

# శ్రీనన్నకు కులాలఆత్మీయత ఏది?

## - మంత్రి ఓటమితో కులాలు ఎవరివైపో తేలిపోయింది



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి డా॥ శ్రీనివాస్ గౌడ్‌కు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఏ కులం ఎంత మేరకు పనిచేసిందనే విషయం తేటతెల్లమైంది. ప్రతిపక్షాలను సైతం ఒంటిచేతితో ఆడుకున్న శ్రీనివాస్ గౌడ్ అధికార నెపంతో తాను చేసిన అభివృద్ధి పనులే మరోసారి గెలిపిస్తాయని ఆశించారు. అయితే అందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల? లేక మంత్రి ఆధిపత్యమా? తెలియదుకాని మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అన్ని కులసంఘాలు మంత్రికి బాసటగా నిలిచి కులాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ముదిరాజ్, రెడ్డి, యాదవ, ఆర్యవైశ్య, పద్మశాలి, జాంద్ర, మహేంద్ర, మైనార్టీ, గిరిజన, నాయి బ్రహ్మణ, దళిత సంఘాలు తదితరులు ప్రత్యేకంగా రోజుకు ఒకరు చొప్పున క్రేన్‌ల సహాయంతో గజమాలలు వేసి మరి శ్రీనన్నకే మా మద్దతు అని ప్రకటించారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా తన గెలుపును ఇక ఎవ్వరు ఆపలేరు అని భావించారు. తీరిక క్షణం లేకుండా సోషల్‌మీడియాను పత్రికా రంగాన్ని వాడుకొని విశేష అధారణ పొందారు. ఎలాగోల ఎన్నికలు వచ్చాయి. పోలింగ్ తేది నాడు ఈవియంలలో మిగతా 2లో

మాజీ మంత్రి డా॥ శ్రీనివాస్‌గౌడ్‌కు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన కులసంఘాలు (ఫైల్)

# కలనిజమాయగా..

- నిన్న ఓటమికి కేరాఫ్ అన్నారు
- నేడు రెండు పదవులా అంటూ కొత్తపల్లవి
- పోగొట్టుకున్న వద్దే వెతుక్కున్నాడు
- కూచకుళ్ల డబుల్ ధమాకా



ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి



ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిరంతర పోరాటం, ఎన్నో ఓటములు, అవమానాలు. మొక్కవోని ధైర్యంతో అవమానాలను ఆశీర్వాదాలుగా ఓటములు గుణపాఠంగా పట్టు వదలని విక్రమార్కుడిలా నిరంతరం ప్రజల్లో ఉంటూ అన్ని అడ్డంకులను అధిగ మించి ఎట్టకేలకు అనుకున్న లక్ష్యం సాదించాడు ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి. అనుకున్న లక్ష్యమే కాదు ఇంతకాలం జరిపిన రాజకీయ పోరాటానికి ఫలితంగా వన్ ప్లస్ వన్ ఆఫర్ అన్నట్లు డబుల్ ధమాకాగా తనతోపాటు తనతనయుడిని సైతం ప్రజలు ఆదరించి అందలం ఎక్కించారు. ఒకే ఇంట్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులతో రాజకీయంగా ఉన్నతంగా నిలిచారు. తనూ ఓడాడు తనకొడుక్కి అదే బంగపాటు తప్పదంటూ ఎద్దేవా చేసిన వారు, సోషల్ మీడియాలో ట్రోలింగ్‌లు ఇచ్చిన వారంతా ఇప్పుడు ఆ తండ్రికొడుకుల విజయంచూసి మాట మార్చారు. ఒకే ఇంట్లో రెండు పదవులా అంటూ కొత్తపల్లవి అందుకున్నారు. ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదన్న వారు అదే ప్రజాక్షేత్రంలో గెలిచి నిలిచిన తండ్రికొడుకుల విజయాన్నిచూడలేక కుళ్లిపోతున్నారు. ఇవేవీ నామినేటెడ్ పదవులు కావన్న సంగతి ప్రజలు మెచ్చి ప్రజాసేవకోసం ఇచ్చిన గిఫ్ట్‌లు అన్న విషయాన్ని విస్మరించడం వారి వ్యక్తి గత రాజకీయ కక్ష పూరిత మాటలకు నిదర్శనం అంటున్నారు పలువురు. తండ్రి అనుభవించిన పదవులన్నీ తన గొప్పేనని చెప్పుకుంటూ ఈ సారి తన వ్యూహంతో ,ప్రత్యర్థితో చేతులు కలిపి ఓడిస్తానంటూ తండ్రికొడుకులకు పరాభవం తప్పదంటూ సవాలు విసిరిన నేత చతికిల బడ్డాడు. పడ్డవాడెప్పుడూ మిగతా 2లో



# జిల్లా అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

## - రాష్ట్ర ప్రొహిబిషన్, అబ్కారి, పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రజా అభివృద్ధిలో పారదర్శకంగా ప్రజా అకాంక్షలకు అనుగుణంగా జిల్లా అధికారులు సమిష్టి బాధ్యత వహించి పనిచేయాలని రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు అబ్కారి, పర్యాటక సాంస్కృతిక మరియు పురావస్తు శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. మంగళవారము ఐడిఓసి సమావేశంహాలు నందు అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పారదర్శకంగా, అవినీత లేకుండా మంచి పరిపాలన అందించాలని అన్నారు. రైతులకు, మహిళలకు సంబంధించి ప్రజా సంక్షేమమే పరమావధిగా అధికారులు పనిచేయాలన్నారు. ఎక్కువగా ధరణి సమస్యలు పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ధాన్యం సేకరణ గురించి ఆరా తీశారు. జూరాల, నెట్టెంపాడు, ర్యాలంపాడు, ఆర్డీఎస్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతవరకు ప్రాజెక్టుల పనులు పూర్తయ్యాయో నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశించారు. టూరిజం, మున్సిపల్, ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్ అధికారులను శాఖల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గద్వాల జూరాల టూరిజంలో మిగతా 2లో

# కాంగ్రెస్‌తోనే ప్రచారంజక పాలన

- 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తాం
- ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతా
- ఎమ్మెల్యే, జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ తోనే బడుగు, బలహీన వర్గాలకు ప్రజా రంజక పాలనను అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.మంగళవారం శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకున్న అనంతరం దేవస్థాన ఈవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే రెండు పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం అందించే పథకానికి అమలు చేశామని ,ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతుబంధు కూడా అమలు చేస్తున్నారని తెలిపారు.మిగతా పథకాలను కూడా 100 రోజులలో అమలు చేస్తామని ఆయన తెలిపారు. బి ఆర్ఎస్ అస్తవ్యస్త పాలనను సరి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుందని ఆయన తెలిపారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అంచనాలు మాత్రమే నీటిపారుదల శాఖ అధికారులు మిగతా 2లో

# నాగర్‌కర్నూల్‌లో నరహంతకుడు...

- పోలీస్ విచారణలో 11 హత్యలు చేసినట్లు ఒప్పుకున్న నిందితుడు సత్యనారాయణ
- కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకొని మరోసారి విచారిస్తాం
- జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో నరహంతకుడు రామటి సత్యనారాయణ క్షుద్ర పూజల పేరు తో అమాయకులను గుప్త నిధుల పేరా నమ్మించి వారి నుండి అందినంత దోచుకొని తదుపరి కడ తేర్చడమే అతని లక్ష్యం అమాయకుల స్థిరాస్తులపై అతని కన్ను పడింది అంటే వారి ప్రాణాలు పోయినట్లే గుప్త నిధులను తవ్వి ఇస్తానని నమ్మబలికి ఇప్పటివరకు 11 హత్యలు చేసినట్లు జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్ఎస్‌చౌహాన్ మిగతా 2లో

## మక్తల్ ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్ :** మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని కలిసి శాలువాతో సన్మానించిన మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెలగొంది వీరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్.ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గూపా చేన్నయ్య.సోషల్ మీడియా సమన్వయకర్త జంగిడి ఆంజనేయులు. సీనియర్ నాయకులు ట్రైసన్ రఘు.బొంత మొగులయ్య .తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనిరుధ్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా మిఠాయి పంపిణీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్** :నవాబుపేట్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత నర్సిములు మిఠాయి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే బరిలో నిలిచిన మొదటి సారె ఘనవిజయం సాధించిన శుభసాందర్భంలో సార్ గారి గెలుపు కోసం తన సొంత గ్రామం అయినటువంటి చెన్నారెడ్డి పల్లి గ్రామంలో తాను తనతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయడం వలన చెన్నారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి మంచి మెజారిటీ ఇచ్చినందుకు గాను ఆ గ్రామ ప్రజలందరికి ప్రతి ఒక్కరికీ ఇంటింటికి తిరిగి స్వీట్ పంపిణీ చేశారు.తమ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యేతో పాదయాత్రకు బయలుదేరిన ముచ్చింతల కాంగ్రెస్ నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ముచ్చింతల గ్రామం లోని మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, కె కె బాబు రెడ్డి, నాగరాజు, బాస్ ,చంద్రయ్య ,మహిపాల్ రెడ్డి, యాదవ రెడ్డి, మరియు ముచ్చింతల గ్రామస్తు లు తదితరులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కురుమూర్తి కి బయలుదేరిన పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

## రెండు గ్యారెంటీలు అమలుపై హర్షం



**మరికల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే శ్రీమతి సోనియా గాంధీ 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులలో రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసినందుకు మంగళవారం మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - ఏఐజిడిఎస్‌యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి.శంకరయ్య




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ లో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జిడిఎస్ జె సి ఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మొదటి రోజు మంగళవారం స్థానిక ఉపతపాల కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏ ఐ జి డి ఎస్ యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి శంకరయ్య మాట్లాడుతూ 2016 లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లోని సానుకూల అంశాలను అమలు పరచకుండా డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవల తో పాటు ఆసరా పెన్షన్ డబ్బు లు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు డబ్బులు ఏ ఈ పి ఎస్ ద్వారా మినీ ఏటీఎం లా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందజేస్తున్న తమను కేవలం 4. 5 గంటలే పనిచేస్తున్న అదనపు ఉద్యోగులు గా గుర్తిస్తు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని. జిడిఎస్ లకు 8గంటలపని పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లో సూచించిన విధంగా సీనియర్ జిడిఎస్ లకు 12. 24 .36. సంవత్సరాలకు సర్వీస్ కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థికపరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు గ్రాట్యుటీ ఐదు లక్షలు కు పెంచాలని జిడిఎస్ సిబ్బంది సంవత్సరం లో 20 రోజులు ఇస్తున్న వేతనం కూడిన సెలవు లను 150 రోజులు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని జిడిఎస్ వారి కుటుంబ మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బస్సింగ్ విధానాన్ని అమలు చేయాలని ఎస్డీబిఎస్ లో జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10 శాతం మరో 10 శాతం కంట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ జమ చేసి తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని రెగ్యులర్ జిడిఎస్ సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్స్టిట్యూట్ ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి ఐపిపిబి ఆర్ పిఎల్ఐ పిఎల్ఐ ఎన్ ఆర్ ఈ జి ఎస్ మరియు అన్ని రకాల సేవింగ్ పథకాలను పని భారం లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిపియం లు రాములు రమాదేవి వెంకటమ్మ మౌనిక శ్రీలత నఫీజ్ బేగం మల్లేష్ శివకుమార్. నర్సింహ్మాస్వామి శివ ఏబిపియం లు రాములు మనోహర్ బాల్ చెన్నయ్య కృష్ణయ్య శ్రీధర్ శివ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదానం చేసిన సీఐ జలేందర్ రెడ్డి






**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు స్వామి కార్వంగ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో శివ మాలలు ధరించిన శివ స్వాములకు మండల దీక్ష కాలం నిత్య అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం సీఐ జలేందర్ రెడ్డి అన్నదానం నిర్వహించి, శివ స్వాములకు వడ్డించారు, గతంలో కల్వకుర్తి ఎస్ఐ గా విధులు నిర్వహించడం జరిగిందని గురు స్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు, సీఐ జలేందర్ రెడ్డి కి శివ స్వాములు శాలువాతో ఘనంగా సత్కరించారు, అన్నదానం మహాదానమని అన్నదానం చేస్తున్న దాతలకు గురు స్వామి ఆనంద్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, నిత్య అన్నదానానికి ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గురు స్వాములు జంగయ్య, ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్, ఖమ్మం శ్రీనివాస్, కాశీం, నిరంజన్, పర్వతాలు, రాఘవేందర్ గౌడ్, రాజు యాదవ్, బాల్ రాజు, రాము, తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కోదండపురం గ్రామంలో మంగళవారం మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల పరిరక్షణ విభాగం కోదాడపురం విలేజ్ ఇటిక్యాల మండలంలో వీసీపీసీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందిసీడీపీఓ సుజత మాట్లాడుతూ బాలలకు ఎదురయ్యే సమస్యలు, బడి బయట పిల్లలు,బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల చట్టాలపై అవగాహన కల్పించి, బలలపై ఎలాంటి వేదింపులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కమిటీ నీ ప్రతి నెల రెండవ మంగళవారం రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల నేస్తం అయినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించరు . గ్రామంలో ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే కూడా మా దృష్టికి తీసుకొని రండి అని చెప్పడం జరిగింది.0 నుంచి 18 సంవత్సరాలలోపు బాలబాలికల అందరికీ ఎలాంటి సమస్య వచ్చినా1098 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేయండి అని కోదాడపురం ఎస్సై కృష్ణదేవరా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాచైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ సంధ్య లక్ష్మి.అంగనివడీ టీచర్ల. ఆశా వర్కర్లు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మొక్కు చెల్లించిన కాంగ్రెస్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో నారాయణపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి గెలుపొందిన సందర్భంగా ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చాకలి రవీంద్రబాబు లక్ష్మీ దంపతులు మంగళవారం మరికల్ శివారులోని శ్రీ ఆదిహనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, రుద్రాభిషేకం, ఆకులపూజ లు నిర్వహించి 101టెంకాయలు కొట్టి మొక్కుబడి చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేందర్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి విజయం సాధిస్తే స్వామివారికి 101 టెంకాయలు కొడతానని మొక్కుకున్నానని అన్నారు. ఆ దేవుడు కరుణించి పర్నికరెడ్డి విజయం సాధించడంతో దేవుడుకి మొక్కుబడి చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, కృష్ణమోహన్, కన్నా,, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ ఆంజనేయ స్వామికి చండూర అభిషేకం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** కోరిన వారికి కొంగుబంగారంగా తమ కోరికలను తీర్చుతున్న మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి మంగళవారం హనుమాన్ మాలాధారణ స్వాములు భజన కీర్తనలతో హనుమాన్ నామస్మరణంతో అంగరంగ వైభవంగా చండూర అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి రాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక, సహకార భక్తి భావాలను కలి ఉండాలని అప్పుడే శాంతియుత సహజీవనం ఏర్పడుతుందని అన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు స్వామి, భాష మౌని రమేష్, సురేందర్ గౌడ్, భారీగారీ రమేష్, కార్తీక్, అనిల్, హనుమాన్ మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

## తిమ్మాజిపేటలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



**తిమ్మాజిపేట మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ కూచిపూడి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం తిమ్మాయిపేటలో ఘనంగా నిర్వహించారు తిమ్మాజిపేట తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తిమ్మాజిపేటకు చేరుకున్నారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా నాయకులు కార్యకర్తలు కేక్ ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కార్యకర్తలకు కేక్ పంచిపెట్టారు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి ఈ సందర్భంగా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి ఎంపిటిసి సభ్యురాలు లీలావతి సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ మహమ్మద్ ఉస్మాన్ కార్యదర్శి మాధవులు నాయకులు లక్ష్మీనారాయణ అబ్దుల్ రవుఫ్ దేవ స్వామి లింగం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరుణ్ కుమార్ బుచ్చిరెడ్డి జంగీరెడ్డి జంగయ్య రాఘవేందర్ బద్దు తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపు నాది కాదు వనపర్తి ప్రజలది

- ఐదేళ్ళు ఒళ్లు దగ్గర పెట్టుకుని సేవలు చేస్తా..
- మదిగట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెయ్యొక్క టెంకాలు కొట్టి మొక్కు తీర్చుకున్నా ఎమ్మెల్యే.
- చిమనగుంటపల్లి వెంకటేశ్వర స్వామి పల్లకి మోసిన మేఘారెడ్డి.
- వనపర్తి విశ్వక్సేన్ గోశాల్లో పశు వైద్య ఆస్పత్రి ని ప్రారంభించిన ఎమ్మెల్యే.
- తరుణ్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కు ఘన సన్మానం..





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గా నా గెలుపు నాది కాదని, అది వనపర్తి ప్రజల విజయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి, పెద్ద మందడి మండలాల వివిద దేవాలయాలను దర్శించుకుని ఆయన మొక్కులు తీర్చు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలకు ఒక సేవకుడిగా ఉండి పని చేస్తానన్నారు. వనపర్తి సెగ్మెంట్ లో ని ప్రజల మధ్యనే ఉంటూ పని చేస్తనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సకారంతో వనపర్తి ని సర్వతోము ఖాభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయం గరడ స్థంభం దగ్గర వెయ్యొక్క టెంకాలు కొట్టి మొక్కు తీర్చు కున్నారు. అంతకు ముందు వనపర్తి పట్టణంలో ని బ్రహ్మ వీదిలో ఉన్న శివాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా వనపర్తి మండలం చిమనగుంట పల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా స్వామి వారి పల్లకి సేవలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అక్కడ భక్తులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న దాన ప్రసాదం స్వీకరించారు. వనపర్తి పట్టణ శివారులోని విశ్వక్సేన గోశాలలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పశువైద్యశాలను ప్రారంభించేశారు. పట్టణాల్లో తిరుగాడుతూ ప్లాస్టిక్ పేపర్లు తిని ఇబ్బందులు ఎదుర్కొనే గోమాతలకు అత్యాధునిక వైద్య సదుపాయాల అందించేందుకు వనపర్తి విశ్వక్సేన గోశాల నిర్వాహకుడు సావిత్రి రామానుజాచార్యులు ఏర్పాటుచేసిన పశువైద్యశాలను ఆయన ప్రారంభించారు. భగవత్ స్వరూపిణిగా చెప్పుకునే గోమాతకు సేవలు చేయడం పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిథి శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన ప్రతి వ్యక్తి భవిష్యత్తు బాగుంటుందని ప్రజాసేవ ముసుగులో ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని ఆయన చెప్పారు. అదే విధంగా వనపర్తి పట్టణంలో ని విఘ్నేశ్వరుని ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఆతర్వాత తరుణ్ ఫంక్షన్ హాల్లో పట్టణ రైస్ మిల్లర్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్ద మందడి ఎంపీపీ రఘు ప్రసాద్ , నాయకులు సతీష్ కుమార్, వనపర్తి కౌన్సిలర్లు బ్రహ్మ య్య చారి, వెంకటేశ్, సుజాత మధు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**తిమ్మాజిపేట మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి తండ్రి కొడుకులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం అప్పాజీపల్లి సమీపంలోని అప్పాద్రి గుట్టపై వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం తండ్రి కొడుకులు వచ్చారు ఈ సందర్భంగా స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్వామివారి దర్శనం కోసం వచ్చినట్లు స్థానిక నాయకులు తెలిపారు ఆలయ పూజారి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలకు స్వాగతం పలికి వారి పేరు మీద అర్చన చేశారు నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామినీ మొక్కినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ ఉస్మాన్ మాధవులు లక్ష్మీనారాయణ దానం బాలరాజ్ సురేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి అశోక్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వరుణ్ కుమార్ మనోహర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శనం చేసుకున్న వారిలో ఉన్నారు.

## వాల్టా చట్టం అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు రెవెన్యూ, పోలీస్, గనుల శాఖ అధికారులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** వాల్టా చట్టం అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు అని తహశీల్దార్ మల్లికార్జున రావు, మైనింగ్ ఏడీ విజయ్ కుమార్ ఏఎస్సై ఆనంద్ లు ఇసుక మాఫియాను హెచ్చరించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని ఇప్పటూర్ కారూర్ లోకిరేవు గ్రామాల్లో అత్యధికంగా కృత్రిమ ఇసుక మాఫియా జరుగుతుంది అని దానిని కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇసుక రవాణా చేసే ఎవరైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇసుక రవాణా చేసే వారిపై ప్రజలు తమకు సమాచారం అందించాలని సూచించారు. రాత్రి సమయంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇసుక మాఫియాను కట్టడి చేస్తామని తెలిపారు. అనంతరం ఇప్పటూరు వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న ట్రాక్టర్లు జేసీబీ లను స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావారు కిరణ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య సర్వేయర్ భంగారప్ప కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జోగులాంబ... మా కోరికలను నెరవేర్చు తల్లి

- పల్లె పల్లె నుండి కదిలిన భక్త జన సందోహం
- అమ్మవారి స్వామివారి ఆలయాలకు కదలివచ్చిన భక్తులు
- కోటి ఒక లింగాలకు నిలయమైన అల్లంపూర్ పుణ్యక్షేత్రం
- కార్తిక దీపాలతో సంతరించుకున్న ఆలయాలు



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** జయ జయహె జోగులాంబ తల్లి మా కోరికలు నెరవేర్చు మాత మేము మొక్కుకున్నా మా మొక్కులను మా పిల్లాపాపలతో నీ యొక్క దర్శనానికి వస్తున్నామని పల్లె పల్లె నుండి పిల్లాపాపలతో మంగళవారం రోజు అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో దక్షిణ కాశీగా పిలువబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారి స్వామివారి పూజలను చేసి దర్శించుకోవడం ఎంతో పుణ్యపులమని భక్తులు తమ తమ యొక్క అనుకున్న కోరికలను నెరవేర్చాలని మొక్కుబడులను అమ్మవారికి స్వామివారికి సమర్పించుకున్నారు. నెల రోజులపాటు కార్తిక దీపాలతో ప్రతిరోజు బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారి ఆలయాల ముందు ఉదయం తెల్లవారుజాము నుండి కార్తిక దీపాలతో మహిళలు వృద్ధులు వికలాంగులు ఎంతో భక్తిశ్రద్ధలతో తుంగభద్ర నదిలో స్నానమాచరించిన అనంతరం కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిశ్రద్ధలను అమ్మవారికి స్వామివారికి సమర్పించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో విరాజుల్లుతున్నడం ఎంతో పుణ్యఫలం గా భక్తులు అభివర్ణించారు దక్షిణ కాశిగా పిలవబడే అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో బాల బ్రహ్మేశ్వర స్వామి ఈ ప్రాంతంలో విరాజిల్లుతూ భక్తుల యొక్క పూజలను అందుకుంటూ వారి యొక్క కోరికలను నెరవేర్చుకుంటూ ఈ పుణ్యక్షేత్రంలోని పవిత్ర తుంగభద్ర కృష్ణ రెండు నదులు కలిసి నది జలాల నీటితో పూజలు అందుకుంటున్న బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రమైన స్వామివారి అభిషేకాలు గంగ జలాలతో చేయడం ఎంతో అదృష్టంగా భక్తులు అభివర్ణిస్తున్నారు.



●పల్లె పల్లె నుండి కదం తొక్కిన భక్తులు.... అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో విరాజిల్లుతున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి నవబ్రహ్మ ఆలయాలను దర్శించుకోవడానికి పల్లె పల్లె నుండి పట్టణం జిల్లా రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో తరలి వస్తుండడంతో అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసిన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి నేను సైతం అంటూ వృద్ధులు వికలాంగులు అమ్మవారి స్వామివారి దర్శనానికై ముందుకు కదిలి దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలంగా సంతరించుకుంది. చిన్నపిల్లల సైతం ఈ కార్తీకమాసాలలో ఎంతో పవిత్రమైన భక్తిశ్రద్ధలతో గంటల తరబడి నిరీక్షించి అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడంతో ఎంతో భక్తి ప్రేమతో చిన్నారులు ఆకర్షణీయంగా నిలిచారు. అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని 9 నవబ్రహ్మ ఆలయాలు ఈ పుణ్యక్షేత్రంలో ఉండటం ఎంతో అదృష్టంగా భక్తులు భావిస్తున్నారు.



●కోటి ఒక లింగాలకు నిలయం అల్లంపూర్ క్షేత్రం... ఈ ప్రాంతంలో కోటి ఒక్క లింగాలకు నిలయమైన అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో పురాతనమైన ఆలయాలు ఈ క్షేత్రంలో ఉండటం భక్తులు ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. ఆ పుణ్యక్షేత్రంలో పరమశివుడే అల్లంపూర్ క్షేత్రంలో నిలయమై భక్తుల పూజలు అందుకుంటూ భక్తుల యొక్క కోరికలను తీరుస్తున్నాడని అలాగే అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠముగా జోగులాంబ దేవి అమ్మవారు అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో కొలువై నిలిచి భక్తుల యొక్క కొంగు బంగారమై భక్తుల పూజలను అందుకుంటూ వారి వారి కోరికలను నెరవేరుస్తున్న జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యఫలమేనని భక్తుల యొక్క నమ్మకం.

●అల్లంపూర్ను దర్శించుకుంటే కాసిని దర్శించుకున్నట్లే... కోటి ఒక్క లింగాలకు నిలయమైన అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసిన కోటి ఒక లింగాలను దర్శించుకుంటే పవిత్రమైన కాశి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నట్లేనని పేద మధ్యతరగతి భక్తులు కాశికి వెళ్లి ఆ స్వామి వారిని దర్శించుకోలేని స్తోమత ఉన్నవారు అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారిని దర్శించుకుంటే కాశిలో ఉన్న స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నట్టేనని భక్తుల యొక్క అపార నమ్మకం. అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసిన పవిత్రమైన శివలింగాలు ఈ పుణ్యక్షేత్రంలో ఎంతో అరుదైన అద్భుతమైన శివలింగాలకు బిరుదు. ఈ పుణ్యక్షేత్రంలోనే పాపనాసిశ్వర స్వామి ఆలయంలో వెలసిన మరకత మహా శివలింగం ఎంతో అద్భుతమైన శివలింగంగా అభివర్ణించొచ్చు. ఈ మరకత మహా శివలింగాన్ని ఒక్కసారి దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం గా చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తుల యొక్క అతి పవిత్రమైన నమ్మకం. ఈ మరకత మహా శివలింగాన్ని భక్తులు చాలా అధిక సంఖ్యలో దర్శించుకోవడం జరుగుతుంది. ఈ పుణ్యక్షేత్రంలో తొమ్మిది నవబ్రహ్మ ఆలయాలు గాలి గోపురాల రూపంలో ఆలయాలు ఎంతో అద్భుతంగా నిర్మించడం విశేషం.



● ఆలయాలకు పోటెత్తిన భక్త జన సందోహం.. కార్తీక మాసాలలో భాగంగా సోమవారం చివరి రోజు కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అలాగే మంగళవారం రోజు కార్తీక దీపాలలో భాగంగా వేలాది మంది భక్తులు నేను సైతం అంటూ అమ్మవారి స్వామివారి దర్శనానికి వేలాది వాహనాల మధ్య ఆలయాలలో భక్త జన సందోహం భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు పిల్లాపాపలతో స్వామివారి అమ్మవారి దర్శనానికి గంటల తరబడి క్యూలైన్లో నిలబడి దర్శించుకోవడం భక్తులు చేసుకున్న పుణ్యఫలాముగా భావిస్తున్నారు. ఇంత పవిత్రమైన పుణ్యక్షేత్రంలో జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వారు వెలసి ఉండడం ఇక్కడి ప్రజలు చేసుకున్న పుణ్యఫలమేనని భక్తుల యొక్క నమ్మకం. వేలాదిమంది తరలివచ్చిన భక్తులు జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ముందు కార్తీక దీపాలను వెలిగించడం ఎంతో విశేషం. భక్తులు తాము తాము అనుకున్న కోరికలు నెరవేర్చాలని ఎంతో భక్తిశ్రద్ధలతో తుంగభద్ర నదిలో పుణ్యస్నానమాచరించి కార్తిక దీపాలను వెలిగించారు.

# ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాబోయే గ్రామ పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఐ.డి. ఓ.సి ప్రజావాణి హాల్లో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై తహశీల్దార్లు, డి.టి లు, బి.యల్. ఒ సూపర్వైజర్ లతో ఓటరు జాబితా తయారు పై సమీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తిచేసిన యువతకు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించాలని, వచ్చిన దరఖాస్తులను మాత్రం చాలా జాగ్రత్తగా పరిశీలించి అర్హులందరికీ ఓటరు జాబితాలో నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. నమోదు కావచ్చు తొలగింపు లేదా పోలింగ్ స్టేషన్ మార్పు చేర్పులు ప్రతిదీ నిబంధనలు, ఒక పద్ధతి ప్రకారం జరగాలని సూచించారు. ఓటరు జాబితా తప్పులు లేకుండా సిద్ధం చేసేందుకు తహశీల్దార్లు, బి. ఎల్. ఒ సూపర్ వేజర్ లు గ్రామాల్లో తిరిగి బి.ఎల్ ఓ లతో కూర్చొని ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకునేందుకు ఇప్పుడు మంచి అవకాశం ఉందని అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా ఓటరు జాబితా న ు ం డ ి చ ని పో ంుు న వారి పేర్లు తొలగించ వద్దని, తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్.ఎస్.ఆర్ 2024 ప్రకారం డిసెంబర్ 20 నుండి జనవరి 5 వరకు పోలింగ్ స్టేషన్ ల పునర్వ్యవస్థీకరణ, ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి సవరించే ప్రక్రియ చేపట్టాలన్నారు. జనవరి 6 న ముసాయిదా జాబితా ప్రచురించాలని, 6వ తేది నుండి జనవరి 22 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఫిబ్రవరి 2 వరకు అన్ని ఫిర్యాదులు పరిష్కరించి 6వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు కమిషన్ కు పంపించాలన్నారు. ఫిబ్రవరి 8వ 2024 న ఓటరు తుది జాబిత ప్రకటించాల్సి ఉంటుందని తెలియజేశారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి యువత ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ యస్ తిరుపతి రావు, తహశీల్దార్లు, డి.టి లు, బి.ఎల్. ఒ సూపర్వైజర్ లు పాల్గొన్నారు.



## నెలాఖరు నాటికి కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ చేయాలి

### - అదనపు కలెక్టర్ మోహన్‌రావు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెలాఖరు నాటికి నూటికి నూరు శాతం కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్) డెలివరీ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు అన్నారు.మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని ఎన్ ఐ సి సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, భారత ఆహార సంస్థ అధికారులు, రైస్ మిల్లర్లతో ఈ సంవత్సరానికి సంబంధించిన కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్ష నిర్వహించారు.మిల్లుల వారిగా డిసెంబర్ 31 నాటికి నిర్ణయించిన మేరకు సీఎంఆర్ చెల్లింపు పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సుమారు 43 రైస్ మిల్లులు అత్యధికంగా సిఎంఆర్ పెండింగ్లో ఉన్న వాటిగా గుర్తించి ఆ మిల్లుల యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సిఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లతో కోరారు.పౌర సరఫరాల శాఖ ఏన్ ఫోర్స్ మెంటు అధికారులు ప్రతి రోజు సి ఎం ఆర్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు టార్గెట్ ప్రకారం సిఎంఆర్ చెల్లించేందుకు అవసరమైన స్థలాన్ని వారికి అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా హమాలీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, డిఎస్ఓ శ్రీనివాస్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజీఎం ,డిపో మేనేజర్ అస్లాం ఏన్ఫోర్స్మెంట్ సిబ్బంది, రైస్ మిల్లర్లు సమావేశానికి హాజరయ్యారు.

## కొత్తగా పాసుబుక్కులు వచ్చిన రైతులు రైతుబందుకు దరఖాస్తు చేసుకోండి



**అయిజ మేజర్ న్యూస్ :** యాసంగికి సంబంధించిన రైతుబంధు డబ్బుల కోసం కొత్తగా పాస్ బుక్కులు వచ్చిన రైతులు ఆయాసివారుల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి దరఖాస్తులు ఇవ్వాలి వ్యవసాయ అధికారులు లోకరాజు తెలిపారు. ఉత్తనూర్ శివారు పరిధి లోని కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన ఉత్తనూరు,సంకపురం, ఈడీగోనిపల్లి గ్రామ రైతులు రైతు బంధు యాసంగి -2023, రైతు బంధు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చినది కాబట్టి ఇట్టి అవకాశం ను సద్వినియోగం చేసుకొని రేపటి నుండి రైతు వేదిక దగ్గర ఉత్తనూరు నందు వ్యవసాయ విస్తరణ అధికారికి ఫారం లు అందించాలని అని వ్యవసాయ విస్తరణ అధికారి లోకరాజు ఒక ప్రకటన లో తెలిపారు.

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున శాసన సభ్యులుగా విజయం సాధించిన తూడి మేఘా రెడ్డిని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి గద్వాల పర్యటన ముగించుకొని తిరిగి వెళుతూ వనపర్తి శాసన సభ్యులను వారి స్వంత ఇల్లు తిరుమలగిరి లోని విల్లా లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి వనపర్తి జిల్లాకు తొలిసారి సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, డి.ఎస్పీ ఆనంద రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు మంత్రికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

# శ్రీ కురుమూర్తి ఆలయ అభివృద్ధికి కృషి

### - స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

### - పాదయాత్రకు వెళ్లి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ, మా ఇంటి ఇలవేల్పు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు . ఎమ్మెల్యేగా విజయం సాధించి స్వామివారికి మొక్కు చెల్లింపులో భాగంగా మంగళవారం తన సొంత గ్రామమైన దమగ్నాపూర్ నుంచి పాదయాత్రగా బయలుదేరి పెద్ద వడ్డెమాన్, చిన్న వడ్డెమాన్ ,ఏదులాపూర్, చిన్న చింతకుంట గ్రామాల మీదుగా పాదయాత్ర జరిగింది.ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులను కలుస్తూ, ప్రజలకు అభివాదం చేస్తూ పాదయాత్ర కొనసాగింది.అడుగడుగునా పార్టీ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ పాదయాత్ర శ్రీ కురుమూర్తి దేవస్థానం చేరుకోగానే ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి స్వాగతం పలుకుతూ కొండపైకి తీసుకెళ్లారు.కొండపై గల ముఖద్వారం వద్ద కు చేరుకోగానే ఆలయ మర్యాదలలో భాగంగా మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అక్కడి నుంచి స్వామివారి సన్నిధిలో శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు స్వామివారి చరిత్ర వివరించి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో జిల్లా, నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జీవించాలని కోరినట్లు తెలిపారు.మా ఇంటి ఇలవేల్పు కురుమన్న సాక్షిగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి ,ఎంపీటీసీ స్వప్న శివకుమార్, ఫర్దీపూర్ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, దామోదర్, కో ఆప్షన్ మహమ్మద్, యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్, జైపాల్ రెడ్డి, ప్రతాప్, జాకీర్ ఎద్దుల మధుసూదన్ రెడ్డి, ధనుంజయ ,గూడూరు శేఖర్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పీరియడును కచ్చితంగా నిర్వహించాలి : డీఈవో అబ్దుల్ ఘని





**నర్వ మేజర్‌న్యూస్:** ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడును కచ్చితంగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని సూచించారు. మంగళవారం నర్వ మండలంలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు.ఎఫ్ ఎల్ ఎన్ మరియు జాలి ఫోనిక్స్ పరిశీలకుల సందర్శనలో బాగంగా పాఠశాలలో గమనించిన అంశాలు ఎఫ్ఎల్ఎన్ ప్రకారము ఉపాధ్యాయుల బోధన,విద్యార్థుల అభ్యసన సాధన పుస్తకాల రాత అంశాలను మరియు జాలి ఫోనిక్స్ ను పరిశీలించడం జరిగింది.ఈ సందర్శనకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ డీఇఓ అబ్దుల్ గనీ గారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ 2.0 ప్రకారము తప్పకుండ బోధన చేసి విద్యార్థుల అభ్యసన సాధన పుస్తకాలను ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసి పిల్లల ప్రగతి మదింపు చేయాలన్నారు.జాలిఫోనిక్స్ ను తప్పనిసరిగా ఒకటి,రెండు తరగతులకు ప్రతి పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా బోధించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా విద్యార్థులలో ధారాళంగా చదవడం అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల విద్యాధికారి వెంకటయ్య, ఎంఎన్ఓ రాజేష్ ,నర్సింలు,డిఆర్పీలు లక్ష్మన్న, శ్రీకాంత్, రాఘవేందర్, జానకి రాములు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్, సత్యనారాయణరెడ్డి, బీసం శ్రీనివాసులు,శివ శంకర్,బాలరామ్ ,వెంకటేష్,ఉస్మాన్,రాజు, రాణి,హరీష్ కుమార్,ఉస్మాన్ ఖాదర్,సిఆర్పీలు నర్సింహులు,రోజా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బేరి నాగేందర్‌కు ఘనంగా నివాళులు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో కీర్తిశేషులు బేరి నాగేందర్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగిం ది. ఉపాధ్యాయునిగా విద్యార్థుల కు అందించిన సేవలను అదేవిధంగా గ్రామ అభివృద్ధి విషయంలో ఆయన పడే తపనను నెమరు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారని నివాళులు అర్పించడం జరిగింది. గ్రామ కార్యక్రమాలలో, క్రీడా పోటీలలో అందరిని ప్రోత్సహిస్తూ ముందుండేవారు. ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని వారి మిత్ర బృందం జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది. భౌతికంగా అందరి మధ్య లేకపోయినా అవయవ దానంతో ఎనిమిది మంది జీవితాలలో ఇంకా బ్రతికే ఉంటూ ఆదర్శంగా నిలిచారనీ అందరూ నివాళులు అర్పించారు. నాగేందర్ ను ఆదర్శంగా తీసుకొని వీలైన సందర్భాలలో అవయవ దానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. వారి మిత్ర బృందానికి, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కిష్టన్న , సామాజిక వేత షేక్ అబ్దుల్ జాంగిర్ సాంబశివుడు , వార్డ్ నెంబర్ నరేష్ ,సూరిబాబు, గోవిందు, కథలయ్య యాదవ్, పాపిగానే ఆంజనేయులు, పడమటి మన్నెంకొండ, అఖిల్ ,వారి కుటుంబ సభ్యులు ఎల్ల మాస్టర్ కౌకుంట్ల మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ 13వ వార్డుకు చెందిన డ్రైవర్ మహమ్మద్ అతిక్(50) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అతీక్ మృతి పట్ల సంతాపం తెలిపి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. స్థానిక నాయకులు రఘు గౌడ్ తో పాటు పలువురు నాయకులు అతీక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ నగదును అందజేశారు. ఇదిలా ఉండగా లైట్ మోటార్ వెహికల్ ఓనర్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిగ్నల్ గడ్డ కార్ పార్కింగ్ వద్ద అతీక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ నాయకులు, పలువురు ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. అతీక్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన

**ఉట్కూర్ మేజర్‌న్యూస్:** ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బాలల హక్కుల అవగాహన సదస్సులో భాగంగా మహిళాభివృద్ధి శిశుసంకేమశాఖ వారు ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ బాలల హక్కులను అందరూ గౌరవించాలని పిల్లల హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త నర్సింహులు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో వుండాలని దేశ అభివృద్ధికి పిల్లలు ప్రాముఖ్యం ఎనలేనిది అని 1098 ను ఉపయోగించుకునే విధానం మరియు విద్యాహక్కు చట్టం 2009, బాలకార్మిక నిషేధ చట్టం 1986 గురించి బాల వివాహనిషేదచట్టం 2006 గురించి వివరించారు. కేస్ వర్కర్ అభిషేక్ మాట్లాడుతూ బాలల హక్కులు, మహిళ శిశు సంక్షేమ శాఖ వారు కల్పించు సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సునీత, సలాం, లియకత్, సుజాత,ఆంజనేయులు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

### - రామాంజనేయ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ సలీమ్



మిడ్జిల్ మేజర్‌న్యూస్: ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని శ్రీ రామాంజనేయ యూనియన్ అధ్యక్షులు షేక్ సలీం అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో మండలంలోని సమీప గ్రామాలకు ఆటోలు నడపలేక పోతున్నామని అన్నారు ఆటోలో ఎక్కే వాళ్లే కరువయ్యారని మహిళలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చి ఆదుకున్నారు అదేవిధంగా ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలని వారు అన్నారు డీజిల్ మందం కూడా కిరాయిలు రావడంలేదని ఈఎంఐ ఇంటి అద్దెలు పిల్లల వ్యయం తలుచుకుంటేనే డ్రైవర్లకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిగణంలోకి తీసుకొని భవిష్యత్ కార్యాచరణలో ఉపాధి కల్పించాలని అన్నారు అనంతరం ఆటో డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ రాజు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్ బిజెపి మండల అధ్యక్షులు లాలు. ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఎం రాములు, కోశాధికారి యాదయ్య ప్రధాన కార్యదర్శి సమ్మద్. ఎనుముల మైసయ్య నాగరాజు కృష్ణయ్య శేఖర్ చంద్రబాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నవాబుపేటలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పర్యటన

### - మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి మొదటి సారి నవాబ్ పేట మండలం లో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. మొదటగా కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపురం మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కాకర్లపహాడ్, తీగలపల్లి, సిద్ధోటంకారుకొండ, రుద్రారం, హన్మసానిపల్లి, కూచూర్,దొడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి, కారూర్, ఇప్పటూర్, చెన్నారెడ్డిపల్లి, యన్మన గండ్ల,దయా పంతులపల్లి, హజిలాపూర్,రాంసింగ్ తాండ, కొండాపూర్, నవాబుపేట్ టౌన్‌లలో పర్యటించనున్నారని తెలిపారు. కావున ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎస్టీ సెల్, బీసీ సెల్, ఎస్సీ సెల్,మైనారిటీ సెల్, సినియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, ఎన్ఎస్యుఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళు ,,కాంగ్రెస్ పార్టీ అభిమానులు మాజీ, ప్రస్తుత ఎంపీటీసీలు మాజీ, ప్రస్తుత సర్పంచ్ లు, మాజీ ప్రస్తుత వార్డు మెంబెర్స్, అన్ని నామినేటెడ్ పదవులు ఉన్న అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఘన స్వాగతం పలికుతూ విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు

### - అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తాం

### - నిజమైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ - ఎమ్మెల్యే డా"కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అందించే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ చేరుతాయని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా గెలుపుకు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు నాయకులు నాన్న ఆప్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధికి నా గెలుపుకు ఏ విధంగా అయితే కారణం అయ్యారో అదే బాటలో అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ ఫలాలు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రతి గడపకు చేరుతాయని అయన తెలిపారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ధైర్యంగా, స్వేచ్ఛగా తమ పనులు చేసుకోవాలని చిరు వ్యాపారులు కానీ పోలీసులు గాని ఏ ఇతర వ్యాపారస్తులు కూడా ఎవరికి భయపడకుండా,ఒత్తిడికి కాకుండా తమ పనులు తాము చేసుకోవాలని ఆయన తెలిపారు. గతంలో మా ఇంటి తలుపు తట్టాలంటే మాజీ ఎమ్మెల్యే కు భయపడి రాలేకపోయారని నిన్నటి నుండి నన్ను కలిసి అభినందనలు తెలుపుతున్నారని,నాకు చాలా సంతోషంగా ఉన్నది,మీకు ఏ కష్టం వచ్చినా, ఏ ఆపద వచ్చినా 24 గంటల్లో నేను అందుబాటులో ఉంటానని,మీ సమస్యలు తీర్చడానికి సహకరిస్తానని ఆయన అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు పూర్తి చేస్తామని తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రెండు నిమిషాలనే రెండు గరంట్లను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీలే కాదు ప్రజల సమస్యలు ఏమున్నా ఐదు సంవత్సరాల్లో పూర్తి చేస్తానని నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా పూరి గుడిసే ఉండకుండా ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించే బాధ్యత నేనే తీసుకుంటానని,అలాగే ఈ నియోజకవర్గంలో అత్యధికంగా నిరుద్యోగులు ఉన్నారని డిగ్రీలు, పీజీలు చేసి కూడా ఉద్యోగాలు లేక వ్యవసాయాన్ని నమ్ముకుని బతుకుతున్నారు. అలాంటి వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఉద్యోగాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నేను నా వంతు కృషి చేస్తానని దానికి నా కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరూ కూడా నాకు సహకరిస్తారని ఆశిస్తున్నానని ఆయన కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీలో రెండు లక్షల నుండి పది లక్షలకు పెంచి ఈ రెండు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నానని,ఉదయం వాకింగ్లో మహిళలను కలిస్తే చాలా సంతోషంగా ఉన్నది మీరు చేసిన ఈ పథకము వలన మాకు చాలా ఉపయోగపడుతుందని వాళ్ళ సంతోషాన్ని వ్యక్తపరిచారని ఆయన అన్నారు. తప్పకుండా రాబోయే ఐదు సంవత్సరాలలో నాగర్ కర్నూల్ రూపురేఖలను మారుస్తానని దీనికి అన్ని శాఖల వారు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,13వ వార్డ్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలను ఆసక్తి కలిగే విధంగా బోధించాలి

### - అంబటిపల్లిలో జీవ,భౌతిక రసాయన శాస్త్రాలపై కాంప్లెక్స్ సమావేశం



**లింగాల, మేజర్ న్యూస్ :** పిల్లలకు జీవ భౌతిక రసాయన శాస్త్రాల పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫొద్దీన్, జిల్లా స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ మురళీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంబటిపల్లి హై స్కూల్ లో జీవ, భౌతిక రసాయన శాస్త్రాలపై స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సహిస్తూ వారికి సులభమైన రీతిలో పాఠ్యాంశాలను బోధించడానికి ఉపాధ్యాయులు చర్య తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో ఉపాధ్యాయులు చేయవలసిన సెల్ఫ్ అసెస్మెంట్ మరియు విద్యార్థుల మార్కుల నమోదు ఉన్నతి ప్రకారం బోధించవలసిన పాఠ్యాంశాల పాఠ్య ప్రణాళికలు ప్రశ్నాపత్రల తయారీ బోధన అభ్యసన కృత్యాల తయారీ కఠిన అంశాలను ప్రయోగాల ద్వారా వివరణ మొదలుకు అంశాలను చర్చించారు. పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన మురళీధర్ రెడ్డిని ప్రధానోపాధ్యాయులు తాహెర్ పాషా, ఉపాధ్యాయులు ఆచాలి, శ్రీనివాసులు సుబ్బయ్య, విజయలక్ష్మి సూర్యనారాయణ, పద్మ, వహీదు శాలువా, పూలదండలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రజాక్, సత్యనారాయణ ,అరవింద్, విక్రమ్, అంజిలాల్ ,వెంకట్రాజ్ గోపాల్ ,లక్ష్మీ ,చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## గుండే పోటుతో మరణించిన ఏఎస్సై : సంతాపం తెలియజేసిన పోలీస్ అధికారులు





**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా లోని ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ నిన్న కర్నూల్ లో గుండే పోటు తో మరణించిన ఏఎస్సై అయ్యన్న కుటుంబానికి ఈరోజు గద్వాల పట్టణము లోని వారి స్వగృహం నందు జిల్లా ఎస్పీ రితి రాజ్, అదనపు ఎస్పీ ఎన్.రవి ఆదేశాల మేరకు సాయుధ దళ డి. ఎస్పీ ఇమ్మనియోల్, డి. ఎస్పీ వేంకటేశ్వర్లు నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను రూ.20వేలు నగదును, పోలీస్ అధికారుల సంఘం తరుపున మరో రూ.30వేలు అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. ఏఎస్సై కుటుంబ సభ్యులను డిఎస్పీలు ఓదారుస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎస్సై అశోక్ బాబు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి
## - జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని దుకాణదారులంతా ట్రేడ్ లైసెన్స్ తప్పక తీసుకోవాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ ఆదేశించారు. మంగళవారం ఆయన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలను సందర్శించి ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించారు. వారం రోజులలో పట్టణములోని ప్రతి ఒక్క షాపు యజమాని ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణంలోని 7వ వార్డుకు చెందిన లబ్దిదారులు సఫీన బేగం కి చికిత్స నిమిత్తం మంజూరైన సీఎం సహాయనిది చెక్కును మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి క్రింద రూ.60 వేలు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని ఈర్లబండ చెందిన లబ్దిదారులు చిన్న నర్సింహులు చికిత్స నిమిత్తం రూ.48 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు, కౌన్సిలర్ దౌలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజమ్ ,మధు, ధర్మ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి
## - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** నవంబర్ 5, 6 తేదీలలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన ,రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడలలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన జి. జస్వంత్, (అక్షర పాఠశాల) ఏ. రంజిత్ కుమార్,( స్కాలర్స్ జూనియర్ కళాశాల) బి .మధుప్రియ, బి. పావని (శాంతినికేతన్ పాఠశాల) జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికై, ఈనెల 26 నుండి 29 వరకు బీహార్ రాష్ట్ర పాట్నా లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులను, ఉత్తర ప్రదేశ్ బుద్ధ గయాలో జరిగిన షూటింగ్ బాల్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న బి .మల్లేశ్వరి, (శాంతినికేతన్ పాఠశాల) విజయవాడలో జరిగిన సౌత్ జోన్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొన్న అనిల్ కుమార్ ను (ప్రభుత్వ జూనియర్ కళాశాల), వెంకటేశును (శాంతినికేతన్ పాఠశాల)ఈనెల 12న, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన స్వగృహంలో జాతీయస్థాయి క్రీడాకారులను ఘనంగా సన్మానించి, అభినందించి నట్లు జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన, అందుకు కృషిచేసిన విశ్రాంత పీఈటి, బి. గోపాలమును , కోచ్ ,ఎస్. రమేష్ కుమారును, పీఈటీలు ఎన్ .రాఘవేందర్ ను, సి. అంబ్రేష్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు. ఈ కార్యక్రమంలో నేరడగం సర్పంచ్ జీ. అశోక్ గౌడ్, అడ్వకేట్ దత్తాత్రేయ,నాగరాజ్,ఓబులేష్,అయ్యప్ప నర్సింలు స్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు : సమస్యలపై ఏకరువు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో స్థానిక యంఎల్ఏ యెన్నెం శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం పలవురు జర్నలిస్టులు కలిశారు. యంఎల్ఏగా గెలుపొందిన తర్వాత మొట్టమొదటి సారిగా ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పాత్రికేయులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యంఎల్ఏకు జర్నలిస్టులు సమస్యలు వివరించారు. ప్రెస్ క్లబ్ నిధులు గోల్‌మాల్, నూతన కమిటీ ఏర్పాటు, డబుల్‌బెడ్ రూం కేటాయింపుల అక్రమాలు, వృత్తిపరంగా జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలను యెన్నెంకు వివరించారు. పాత్రికేయుల సమస్యలను సావధానంగా విన్న యంఎల్ఏ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. గత పాలకుల అహంకార కుట్రపూరిత విధానాలకు మోసపోయిన విలేకరులకు తగు న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులు యూనియన్లకు అథితంగా కలిసికట్టుగా సమస్యల పరిష్కారానికి తనకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఇళ్ళులేని నిరుపేద జర్నలిస్టు కుటుంబాలను అదుకునేందుకు జర్నలిస్టులు అందరు ఏకతాటిపైకి వచ్చి ఒక జాబితాను రూపొందించి తనకందించాలని విచారణచేసి నిజమైన అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ప్రెస్ క్లబ్ ఎన్నిక, నిధుల విషయంలోకూడా జిల్లా కలెక్టర్ డిపిఆర్ఓల తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. యంఎల్ఏకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ రఫీ, రవి కుమార్, శివకుమార్, మెట్టుకాడి ప్రభాకర్, పళ్ళ శ్రీను, జెమిని శేఖర్, ఆశోక్ కుమార్, చంద్రశేఖర్, మధు, రాములు, శ్రీనివాసులు, కృష్ణ, మణి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్ రవి నాయక్





**కోయిలకొండ మేజర్ న్యూస్ :** ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు.మంగళవారం ఆయన కోయిలకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేయడమే కాకుండా, రికార్డు రూమును, ధరణి పోర్టల్ ను, మీ- సేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ తనిఖి సందర్భంగా వివిధ రకాల దరఖాస్తులు పెండింగ్ లో ఉండడాన్ని పరిశీలించిన ఆయన ధరణి ఆపరేటర్ తో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ త్వరగా పరిష్కరించాలని చెప్పారు.మీ- సేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మీ -సేవ కేంద్రాన్ని నిర్వహించాలని, కేంద్రాన్ని ఎప్పుడూ మూయవద్దని,మీ- సేవ నిర్వాహకునికి సూచించారు. అక్కడే ఉన్న ప్రజలతో కలెక్టర్ ధరణిలో ఏమైనా సమస్యలు ,ఇబ్బందులు ఉన్నాయా ?అని ప్రశ్నించగా తమ భూములు ఇతరుల పేర్లపై ఉన్నాయని ,వాటిని తమ పేరుపై మార్చుకునేందుకు వచ్చామని,అవి త్వరగా అయ్యేలా చూడాలని వారు కలెక్టర్ తో కోరారు.కోయిలకొండ తహసిల్దార్ పి.భరత్ గౌడ్ ,డిప్యూటీ తహసిల్దార్ మురళి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం హాజరు పెంచాలి : కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం హాజరు పెంచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యాశాఖాధికారులకు అదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని గురుకులు, మైనార్టీ, సాంఘీక సంక్షేమ, విద్యా శాఖ అధికారులతో విద్యపై వార్షిక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూ డైస్ ప్లస్ లో ప్రతి విద్యార్థి ప్రొఫైల్ తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఆధార్ లేని విద్యార్థుల ఎంతమంది ఉన్నారని ఆరా తీశారు. ఆధార్ లేని విద్యార్థుల చదువు బ్రేక్ ఆఫ్ కాకుండా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టీసీ, బోనాఫైడ్ ఇచ్చే విషయం లో ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలని డీఈఓకు ఆదేశించారు. జిల్లాలో విద్యార్థులు బడి బయట తిరగకుండా పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. వివిధ ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత, రెసిడెన్షియల్ పాఠశాలలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో విద్యార్థులకు ఉపకార వేతనాలు సకాలంలో అందించాలని అన్నారు. విద్యార్థులందరికీ ఫెస్ రికగ్నైజ్ సిస్టమ్ లో నమోదు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి ముషాయిదా బేగం, బీసీ సాంఘీక సంక్షేమ శాఖ అధికారి శ్వేతా ప్రియదర్శిని, మైనార్టీ రెసిడెన్షియల్ అధికారి, ఎమ్ ఈఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాముర్ అంజనేయ స్వామిని దర్శించుకున నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి






**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్నరాజమూరు గ్రామం లో వెలసిన ఆంజనేయ స్వామి వారిని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి. వారి కుటుంబ సభ్యులు కలిసి ఆలయంలోని మంగళ వారం నాడు స్వామి వారికి ప్రత్యేక పూజలు.నిర్వహించారు.అనంతరం నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మీడియాతో మాట్లాడుతు రాజమూరు ఆంజనేయస్వామి తమ ఇంటి దేవుడని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇక్కడకు వచ్చి రాజమూరు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. చిన్న రాజాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.